



ఎంత ప్రయత్నించినా ఈ అనుభవం అసత్యమని విశ్వసించ లేక పోతోంది సుధ! కాని ఇది వాస్తవం. విశ్వసించినా విశ్వసించకపోయినా ఇది సత్యం. దాని విలువ దానికుంది. అది గతాన్ని, చరిత్రని తవ్వుతూనే వుంటుంది

సరిగా నెలరోజులక్రితం ఇదే రోజు జీవితంలో మ త్తరమైన రోజు తన హృదయంలో ఎక్కడో ఒక

మూలగా అస్పష్టంగా మెదిలే ఒక భావాన్ని పూర్తిగా వెలుగులోకి రాకముందే విస్మరించవలసివచ్చినా, ఆ తరువాత ఆ భావానికి ఎక్కువ విలువ నివ్వలేక పోయింది. తన బాధ్యతను హృదయపూర్వకంగానే స్వీకరించింది. కానీ—

అద్దంముందు కూర్చోలేకపోయింది సుధ. ఎదురుగా కనిపించే ఆ ప్రతిబింబం తనది కాదు. అదో క్రొత్త రూపం— క్రొత్త జన్మ. ఆశలు, కోరికలు, అన్నీ నశించిపోగా మిగిలింది రూపం, మోడైన వృక్షంలా!

ఆ ప్రతిబింబాన్ని చూసినప్పుడల్లా ఇది నిజంగా జరిగిందా అని ప్రశ్న? నిజంగా జరిగిందని అద్దం సమాధానం చెబుతుంది వికటంగా నవ్వుతూ ఆ వికటాట్టహాసానికి దద్దరిల్లిపోయి, మెల్లగా లేచి కిటికీతలుపుని తెరచి *బయటకు చూస్తూ నిలుచుంది!

గులాబీలు నెత్తురులో తడిసి ఎర్రబడినయి. వాటికి కన్నీరులా మంచు బిందువులు మెరుస్తున్నయి.

ఇప్పుడు ఆ మురళీరవం వినిపించటంలేదు. ఇంకా కొంచెంసేపుంటే గాని వినిపించదు. ఈ వ్యర్థ జీవితానికి అది కాస్త శాంతి నిస్తున్నది. కాని మండే చితిలో ఒక కొరివి ఆరినంత మాత్రాన ఏమౌతుంది?

కొన్నాళ్ళక్రితంవరకు ఈ కిటికీ వద్దే నిల్చుని తన్మయత్వంలో ఆ మురళీ రవాన్ని వినేది అత నెంత అద్భుతంగా మురళి వాయించేవాడు? ఆ మురళీ రవం సృష్టిసూక్తం చదివేది. తన హృదయంలోని భావాలు ఆనందంతో తేలికయ్యేవి. తను పరవశించిపోతూ వినేది. తను పరవశించిన కొద్దీ ఆ రవము తన హృదయానికి దగ్గరగా, హృదయంలో ... ఆత్మని స్వాధీనం చేసుకుని, ఆ ఆత్మలోనే వినిపించి— ఏమిటో?

తన ఆత్మసంపద ఆ మురళీరవానికి వృద్ధిపొందిందో, తరిగిందో? ఏమైనా దాన్ని వినకుండా వుండలేకపోయేది. తను భావచైతన్యంలో ఊగిపోయేది. ఆ భావచైతన్యమే ప్రేమ యొక్క సమగ్ర స్వరూపం. అది ఆత్మాశ్రయము; అదే ఆత్మ చైతన్యం. తన ముఖం ఈ చైతన్యానికి కాంతివంత మయ్యేది.

తనకు తెలియకుండానే ఆ కిటికీ చువ్వలు పట్టుకుని ఆ మురళి ఎవరు వాయిస్తున్నారోనని చూసేది; కాని ఎవరూ కనిపించేవారు కాదు. ఆమె గుండెల్లో రాధాకృష్ణుల ప్రణయ తత్వానికి రూపకల్పన జరిగేది. తను రాధ అయేది. అతడు కృష్ణ డయేవాడు. అత నెలా వుంటాడో. ఏం చేస్తాడో కూడా

తెలియకుండానే సుధ ఈ ఆలోచనకి తావిచ్చింది. ఇది ఊహే కావచ్చు. సత్యచ్ఛాయే కావచ్చు. కాని అతను ఆ ఉపాసనముద్రపు తరంగ చక్రవర్తి మాత్రం కాదు. అతను సత్యస్థిరుడు శాశ్వతుడు. మృత్యువునుండి అమృతత్వానికి, చీకటినుండి వెలుగుకి, అసత్యంనుండి సత్యపథానికి తీసుకు వెళ్ళగల ధీరోదాత్తుడు. తనకు అస్థిత్వమివ్వగల పరిపూర్ణుడు.

రోజూ అదే సమయానికి వాయించేవాడు, సరిగా ఉషోదయమప్పుడు.

క్రొత్తగా గదిలోకి వచ్చి చేరాడు అతను. మొదట్లో అతనిమీద ఎలాంటి భావము లేదు. తను చలించలేదు. తనలో చైతన్యం కలుగలేదు. ఒక విధమైన జడత్వంతో జోగుతున్నది హృదయం.

మొదటిసారి మురళి పాట వినేసరికి అతని ప్రతిభమీద నమ్మకం కలిగింది. అది ప్రాణాన్ని స్పందించింది. దానితోపాటు వరసగా అతని జీవితాన్ని, ఆత్మని అన్నీ విశ్వసించింది. ఇన్నిరోజులనుండి ఇతని కోసరమే ఆ గది ఖాళీగా వున్నదా? తామిద్దరి మధ్యా ఎన్నో పూలమొక్కలు. తనలాగే అవికూడా మురళీ రవానికి పరవశించేవి. రాధలా నల్లనివాడు, పద్మనయనంబుల వాడు, నవ్వు రాజిల్లెడు మోమువాడు, మౌళి పరిసర్పిత పింఛము వాడు ఓ మల్లియలారా! మీ పొదలమాటున లేడుగదమ్మా చెప్పరే!' అంటూ అడుగుదామనుకుంది. కాని ఎదో సిగ్గు ఆ భావాన్ని సరిగా స్పష్టీకరణ చేయలేదు. ఒక విధమైన హృదయోన్మాదం. తన హృదయం చుట్టూ గూడు కట్టుకుని ప్రేమలోని దౌర్బల్యం, ముందడుగు వేయలేని నిర్బంధ ప్రాతిప్రత్యం. ఒక విధమైన బాధతో అల్లాడి పోయింది. ఆ పాటలో ఏ శక్తి వుంది? ఏమిటీ శాంతి? ఆ బాం తీయగానే వుంది. తనలోని ఈ భావమే సర్వస్సృష్టిని వెతికించింది. అది సౌందర్య సంయుక్తమైన సత్యం.

ఇదే విచిత్రం! సుధ అతని బాహ్య జీవితాన్ని చూడలేదు. అతని ఆత్మని దర్శించింది. ఆ ఆత్మకు పరిమళంలాంటి మురళీరవాన్ని ఆస్వాదించింది. ఆ రవాన్నీ, ఆ ఆత్మనీ తన ఆత్మలో భద్రంగా దాచుకుంది.

సుధ నిట్టూర్చింది,

అద్దంలో ప్రతిబింబము వెక్కిరించింది

"సుధా! ఎందుకమ్మా నిలబడ్డావు?" అంది తల్లి ఆప్యాయంగా భుజంమీద చేయివేసి.

సుధ తల్లి వంక చూసింది,




"చాలా శ్రమపడి పరుగెత్తుకొచ్చారుగాని, నేను న్యూస్‌పేపర్ రిపోర్టర్నేనయ్యా."

"ఏంలేదమ్మా!" అని మాత్రం అనగలిగింది ఎంత ఆపుకుందామనుకున్నా దుఃఖం ఆగలేదు

తల్లి కన్నీళ్ళతో కూతురివంక చూసింది ఈ ఆరని కుంపటి నెలా భరించేటట్లు ?

"అమ్మా! అత నెంతబాగా వాయిస్తున్నాడో విన్నావా?"

ఇదే ప్రశ్నకి తల్లి నవ్వుతూ సమాధానం చెప్పింది ఒకనాడు కాని ఈనాడు అలా చెప్పలేకపోయింది

"తప్పమ్మా!" అంది హీన స్వరంతో తల్లి

"ఏమిటి తప్పు?"

"నువ్వు ఆవిషయంలో ఆలోచించ గూడదు మనది సుప్రసిద్ధమైన వంశం దాని కప్రతిష్ట — "

తల్లిమాటలకు జవాబు చెప్పాలనుకుంది తీవ్రంగా

"కాని ఆ ఆచారాలు మనశ్శాంతిని పొందవద్దంటయ్యా! స్త్రీ శీలాన్ని మనస్సు రక్షించగలదు గాని ఈ కట్టుబాట్లు రక్షించగలవా అమ్మా?"

"అలా అని — నీ మనస్సు నాకు తెలుసు తల్లీ కాని లోకం?"

సుధ మాట్లాడలేకపోయింది ఆమె హృదయం దుఃఖంతో నిండిపోయింది ఈ తుఫానుకు తట్టుకోలేకపోయింది

"నన్నెందుకిలా అన్యాయం చేశారమ్మా?" అంటూ బావురుమంది

ఇక ఈరోజునుండి అన్నీ నిర్బంధాలు, నియమాలు. స్వాతంత్ర్యము లేదు. బంధ మనేది ఎవరికి వారు తొలించుకుంటేనే అందం, ఆనందం. కాని ఆ సంకెళ్ళు అదృశ్యంగా తగిలించారు. తీస్తే తప్పు, కూర్చుంటే తప్పు. ఎదురువస్తే తప్పు. ఏమిటి, తనేం పోగొట్టకుంది? తను విశ్వంలోంచి ఎందుకు వేరయింది? తనకు కావలసిన దాన్ని విశ్వంలోంచి ఎందుకు తీసికో లేదు? ఇదివరకు లేని కట్టుబాట్లు ఇప్పుడెందుకు? ఈ ఆత్మవేదనే ఆమెకు విషమై కాటువేసింది. మరణోన్ముఖురాల్ని చేసింది.

## 2

సరిగా ఈ సమయానికి కృష్ణ సుధని గురించి ఆలోచిస్తున్నాడు. నెలరోజుల క్రితం ఆ అమ్మాయి ఎంతో ఉత్సాహంతో తన పాట వినేది. తన దేహాన్ని, తన వ్యక్తిత్వాన్ని మరిచిపోయేది.

ఆమె ఉత్సాహాన్ని, పారవశ్యాన్ని చూసి అత నింకా అద్భుతంగా వాయించేవాడు. లోకానికి తను అప్రయోజకు డైనా ఆ అమ్మాయి తన ప్రతిభను గుర్తించినందుకు సంతోషించాడు. జీవితంలో తనని ఒక స్త్రీ బుద్ధిగ్రస్తుడ్ని చేసుకుంది. ఆమె ముఖంలోని భావపరంపరలు తనని పలుకరించేవి రాగానికి తగినట్టుగా రంగులు మార్చుకునేవి.

మానవుడి బాహ్య జీవితానికే గాక, హృదయానికి కూడ విలువ నివ్వగల మనుష్యు లున్నారని తెలిసింది. బరువెక్కిన జీవితం తేలికైంది. నిరాశా, నిస్పృహా దరికే రాలేదు కొన్నాళ్ళు. ఆ అమ్మాయికోసరమే వాయించే వాడు తను.

అదవరకులా అతనిగుండెలో లావా ప్రవహించటం లేదు. అతని మేధ యొక్క భాషకన్నా ముందుగా హృదయం మాట్లాడే భాషని అర్థం చేసుకుంది సుధ. ఇంతకన్నా ఆనందపు విషయం ఏముంటుంది? కాని ఒక్కొక్కప్పుడు నిరాశ చోటుచేసికునేది.

'ఆమెవరు? నేనెవరు? ఆమె నా వేణువుని ప్రేమించినంతగా నన్ను ప్రేమించలేదేమో?' కాని ఆ వేణువు తన ప్రాణవేణువేనన్న సంగతి అతనికి తెలియకపోలేదు. మళ్ళీ అదే ధైర్యం.

ఇది వాసంతరసస్రవంతి. ఇది ఆత్మలో ఆది సృష్టి. ఇది స్వాప్నిక జగత్తు. ఆమెలో సర్వసృష్టిని చూశాడతను. ఆమె కదిలితే సృష్టి కదిలేది...

ఆమె కనపడనిరోజు తపించిపోయేవాడు. కాని దానికి కారణం తెలిసేది కాదు. ఈ ప్రేమోన్మాదమైన లయస్థితి అత న్నావరించి లోకుల దృష్టిలో

మరింత 'అప్రయోజకుడ్ని' చేసింది అతను తన ఆత్మకన్నా ఆమె ఆత్మకు దగ్గరవుతూ వచ్చాడు

కాని ఇలా ఎన్నాళ్ళో సాగలేదు ఒకనాడు తన వేణుగానాన్ని చీలుస్తూ వాళ్ళింట్లోంచి బాజాలు వినిపించినయి అతను ఉలికిపడ్డాడు కిటికీ తలుపులు తెరిచి ఆత్రంగా వాళ్లింట్లోకిచూశాడు నవవధువై, మరొకరి జీవితానికి భాగస్వామినై, అతనితో ధర్మాచరణకి సహకరించటానికి చేయిపట్టుకునిపోతూ కనిపించింది

ఆ తరువాత ఆమె వచ్చినా, కనిపించినా ఆమె మెడలోని మంగళసూత్రం ఒక హద్దును అతనికి నిర్దేశించింది అందుచేత అతనిలోని భావాలు హృదయంలోనే అణిగిపోయేవి వాటి వేడికి హృదయం కాలిపోతూండేది. ఇలా కొన్నాళ్ళు గడిస్తే ఆ హృదయం పూర్తిగా దహించుకుపోవటం నిజం అప్పుడు ఈ సత్యం విలువ ఏమౌతుంది? సత్యం-శివం-సుందరంలతో మిళితమైన జీవితం విలువ ఏమౌతుంది? హృదయపు విలువను గుర్తించినంతమాత్రాన బాహ్యజీవితాలను ఎవరు మరచి పోగలుగుతున్నారు? వారి హృదయం చుట్టూ నల్లగా వలయాకారంగా నీడగా కట్టుకున్న ఈ జడత్వంలోంచి ఎవరు బయటకు రాగలరు? ప్రకృతి విధించే ఈ దారుణమైన శిక్షకు ఎదురు తిరిగి ఎవరు సమాధానం చెప్పగలరు? చెప్పగలిగింది ఒక్క మరణమే తన కలయైన జీవితాన్ని, తన జాగృతిలో కరగించుకుని ఆ జీవితపు సత్యాన్ని ప్రకటించటమే అది చేయగలిగింది

ఆమె బొట్టులేని ముఖంతో కనిపించినప్పుడల్లా అతను కృంగిపోయేవాడు కాలదేవత, ప్రేమదేవత కలిసి అతని దేహాన్ని, ఆత్మని ఆప్యాయంగా రాచినందువల్ల వేడెక్కిన రక్తం చల్లబడింది అతను ప్రేమ యొక్క సమగ్ర స్వరూపాన్నే చూశాడు అది త్యాగానికి అతిసన్నిహితంగా వుంది ఒక తేజస్సుని అతని ఆత్మలో ప్రవేశపెట్టింది జీవన వీణని ఆమెచేతిలో పెట్టకమునుపే ఆమె దూరంగా వెళ్ళటం జరిగింది ఆమెకు ఒక పరిధి ఏర్పడింది ఆ పరిధిలోంచి ఆమె బయటకు రాలేదు తను వెళ్ళలేదు తామిద్దరూ రెండు జడస్వరూపాలై జీవించాలి. ఆ జీవితాలకి అర్ధమేమిటి? పరమార్ధమేమిటి? వాటి కోసరం అన్వేషిస్తే అందేది శూన్యమే! కొన్ని కలలకి రూపమే గాని అర్థముండదు. ఇదీ అలాంటిది ఇది అమృతం నిండని వట్టి మట్టిపాత్ర తనంత తానుగా మృణ్మయత్వంలో ఆ అమృతాన్ని పోగొట్టుకుంది ఈ స్వయంకృత అపరాధానికి ఎవరు మాత్రం ఓదార్చగలరు?


## 3

కుమార్తె జన్మించిందని ఆనందించి ఆకాశాని కెగిరిన సుధ తండ్రి తన చేతుల మీదుగా కన్నకూతురి చితికి అగ్ని పెట్టవలసివస్తుం దని అనుకొని ఉండడు.

తన మనస్సులో తనే కుమిలిపోతూ, ఏవో ఆలోచనల మంటలచేత తన హృదయాన్ని దహింపచేస్తూ దూరంగా ఆకాశంలో శూన్యాన్ని చూస్తూ సుధ. ఈ మృత్యుదూత చిరు పదాల కింద నలిగిపోవాలని వింటున్న దని ఎవ రనుకున్నారు? ఈ విశాల విశ్వంలో జీవ సౌందర్యం ఆమెను ప్రతిక్షణము పరిహసిస్తు న్నది. ప్రకృతికూడ ఆమె మీద త్రాచుపాములా పగ బట్టింది. ఆమెకు ఎక్కడ తిరిగినా, ఏం చూసినా ఆ పాముల బుసలే వినిపించి నయి. ఆమె హృదయంలో ఆ హాలా హలం దుఃఖంలా ప్రవహించింది. సరిగా పదహారు సంవత్సరాలలో నూరు సంవత్సరాల అనుభవాన్ని చవి చూచిరది. ఈ విపుల జగత్తు అంతా ఆమెను విస్మరించినా మృత్యుకన్య విస్మరించలేదు. ఆమె ప్రార్థన శ్రద్ధగా విన్నది. ఓదార్చింది. ప్రసన్నంగా కనిపించింది. తనలోకి లాక్కుంది. ఆమె మరణించి బ్రతకాలని బయలు దేరంది. బ్రతికినన్నాళ్ళు ప్రకృతి ఆమెకు రసమయంగా కనిపించలేదు. విధి ఇచ్చిన దారుణ శాపంతో ప్రకృతి కావాలని సౌందర్య విహీనమై దర్శన మిచ్చింది.

ఆశలన్నీ నిమజ్జనమైన సుధ నిర్జీవంగా పడుకుంది. ఆమెకు ఇక కలలు రావు! ఆమె కళ్ళు ఇంకా శూన్యాన్నే చూస్తున్నాయి. అనిమేషంగా ప్రకృతిని మరణాయుధంతో కొట్టి పరిహసిస్తూ నవ్వుతున్నయి ఆమె పెదవులు. తనలోని విలువైన పదార్థాన్ని ఎన్నడో పోగొట్టుకున్న సుధ ఈనాడు తనని తనే పోగొట్టుకుంది. ఇది గొప్ప వరం. ఆమె జీవితం యొక్క అర్థాన్ని కేవలం విరక్తితోనే అన్వేషించింది. ఇన్నాళ్ళకి స్థిరత్వాన్ని పొందగలి గింది. స్పర్శజ్ఞానమే లేదామెకు. ఇచ్ఛ లేదు భావస్పర్శచేత ఆమె హృదయం ఉప్పొంగటం లేదు. దానికి స్పందించాలని లేదు. సుధ కోరికలతో పాటు అదికూడ ఆగి అణిగిపోయింది. ఈ క్రొత్త అవస్థని కోరితెచ్చుకుంది. ఆమె హృదయంలో స్వరాలు, అప స్వరాలు రెండూ మాయమైనాయి. ఆమెనిండా తెల్లని దుప్పటి కప్పారు. తలక్రింద జ్యోతి వెలుగుతున్నది. ఇప్పుడు ఆమె అన్నీ భరించగల స్థితిలో వుంది. కాని ఎవరినీ ఓదార్చలేక పోతున్నది.

ఓదార్చింది ఒక్క కృష్ణనే. అతనికి ఆమెను పోగొట్టుకున్నా ననే భావం లేదు. తన దగ్గిరేవుంది ఆమె. నిరంతరం తనుచుట్టూ ఆమె పరిభ్రమిస్తూనే




"క్షమించండి, మీరు తప్పు డైల్ చేశారు. ఫోను పెట్టేసి మళ్ళీ రింగ్ చేయండి."

వున్నది. ఆమె కోసరం తన అహం రాత్రింబవళ్లు శ్రమిస్తూనే వున్నది. ఆమె ఆత్మ వలయాకారంగా తన ఆత్మచుట్టూ తిరుగుతూనే వున్నది. అదే అతని హృదయాన్ని రసమయం చేసింది.

సుధ నిర్వికారంగా పడుకుంది. ఆమె ఎక్కడికి పోయిందో? మానావమానాలకు చోటులేని ఏ లోకంలో తిరుగాడుతున్నదో! ఈ లోకంలో పొందలేని న్యాయాన్ని ఏ లోకంలో పొందగలిగిందో? ఏమిటిది?

కాలపురుషుని కేళీవిలాసమా?

కాలవేదికపైన కర్మనాట్యవిన్యాసమా?

మరణమహానృత్యంలో పరవశించి సోలిపోయినట్లుగా వుంది సుధ. ఇది చైతన్యంలోంచి ఆవిర్భవించిన ఒడత్వం. శాశ్వతమైన మరో స్థితి. ఈ అంతరజగత్తులో ఆమెకు ఎవరూ తోడులేరు.

సుధని తలుచుకోగానే కృష్ణకి దుఃఖం రాలేదు. జాలి కలిగింది తన విషయం అటుంచి ఆమె ఏం సుఖపడింది అని ప్రశ్నించుకున్నాడు. ఆ ప్రశ్నకు జవాబు లేదు ఆమె జీవితాన్ని అతను ఎరుగడు. కాని కొద్దికాలంలో ఆమెకోసరం ప్రపంచంలోని సుఖద్వారాల తలపు లన్నీ మూసుకున్నాయి. దురదృష్టం నాట్యం చేయటానికి ఆమె జీవితం చక్కని వేదిక అయింది.

శవాన్ని స్నానం చేయించే సరికి దాదాపు ఒంటిగం టయింది

ఈశ్వరుని పాదస్పర్శచేత శ్మశానానికి కూడ క్షమాగుణం అబ్బినట్లుంది. సుధని జాలిగా ఒడిలోకి తీసికుంది.

కాలగర్భంలోంచి ఒక పుష్పం రాలిపోయింది.

కృష్ణ మౌనంగా నిలబడ్డాడు. చితి రగిలింది; అగ్నిభట్టారకుడు విజృంభించాడు.

దూరంగా చెట్టుక్రింద ఎవరో బైరాగి తంబురా వాయిస్తూ పాడుతున్నాడు.

జన్మంతా ఒక పవిత్రయజ్ఞం
చావందులో పూర్ణాహుతి
జన్మకు సత్యం చావొక్కటే !

కృష్ణ మనస్సులో ఎన్నో ఆలోచనలు మెదిలినయి. వాటికి సరిగా రూపం లేదు. అతనికి తెలియకుండానే అతని కళ్ళ వెంబడి నీళ్ళు కారినయి. ఆ అశ్రుమాలలోంచి ఎన్ని భావాలు? దురదృష్టవశాత్తు వాటికి స్వరం లేదు.

ఏమిటీ మరణ మంటే? ఎందుకీ మరణం మానవుడికి? అందమైన పువ్వు రేకుల్ని ఆ పుష్ప సౌందర్యాన్ని ప్రోగు చేయదలుచుకున్నాడా భగవంతుడు?

క్షణకాలపు శ్మశానవైరాగ్యం అందరినీ ఆవరించింది. కపాలమోక్షమయ్యాక అందరూ గృహోన్ముఖులైనారు కాని కృష్ణ కదల్లేదు. ఆమెను నిర్దాక్షిణ్యంగా పంచభూతాలకి అప్పజెప్పి వెళ్ళిపోవటం అతనికి మనస్కరించలేదు. ఆమెలో 'నేను' ఏమైంది?

అగ్ని వేయినాలుకలు చాచి చితిపై నాట్యం చేస్తున్నాడు. పరమేశ్వరత్వాన్ని పుణికి పుచ్చుకున్న శ్మశానసుందరి నవ్వుతోంది. ఆ శ్మశానసుందరి ముఖాన ఎర్రనిబొట్టులా వుంది సుధచితి! "ఎందుకు బాబు, అంతా అయిపోంది. ఎళ్ళండి?" అన్నాడు కాటికాపరి చితిని సవరిస్తూ

"ఏమయింది? ఏమీ కాలేదు!—"

"అంతే బాబు," అన్నాడు కాటికాపరి ఓదారుస్తున్నట్లు. కృష్ణ బయలుదేరాడు. అయితే ఒక అజ్ఞాతశక్తి, క్రియాత్మకమైన భావం అతన్ని వెంబడిస్తునే వుంది. అతని హృదయంలో—

'విశ్వం దర్పణ దృశ్యమాన నగరీ
తుల్యం నిజాంతర్గతమ్
పశ్యన్నాత్మని మాయయా బహిరివ
ద్భూతం యథా నిద్రయా
యస్సాక్షాత్కురుతే ప్రబోధ సమయే
స్వాత్మాన మేవాద్వయమ్
తస్మై శ్రీ గురుమూర్తయే నమ
ఇదం శ్రీ దక్షిణామూర్తయే

అని వినిపిస్తూనే వున్నది!

# 4

అర్ధరాత్రి! గది నిశ్శబ్దంగా వుంది.

కృష్ణకి నిద్రపట్టలేదు. పక్కింట్లో గోడగడియారంలో జీవితం తరిగి పోతున్నది.

బెడ్ లైటు విశాల విశ్వంలో నల్లని పొగను వెదజల్లుతూ వెలుగుతున్నది. ఉన్నట్లుండి ఈ నిశ్శబ్దాన్ని చీల్చుకుని అస్పష్టంగా వచ్చింది పిలుపు.

"కృ – ష్ణా!"

కృష్ణ ఉలికిపడిలేచి కూర్చుని చుట్టూ చూశాడు.

గుడ్డివెలుగులో గదిలోని ప్రతి అణువు నిర్లక్ష్యంగా నవ్వి ఊరుకుంది ఇతన్ని చూసి.

కృష్ణ లేచి కిటికీతలుపులు తెరిచి చూశాడు.

గుడ్డివెన్నెల కాస్తోంది బయట.

ఈ హేమంత శర్వరి ఊపిరి బిగబట్టి నిశ్శబ్దంగా అడుగులు వేస్తూ పోతున్నది.

ఓంకారమయమైన సృష్టి. పుటలు విప్పుకుంటున్నది. మౌనముద్రలో దాక్కున్నయి పూలు.

"కృ – ష్ణా"

ఏమిటీ ఆర్తనాదం? ఎక్కడిదీ పిలుపు? ఏమిటో దిగులుగా –

అప్రయత్నంగా ఆ కిటికీవైపు చూశాడు కిటికీ తలుపులు వేయబడివున్నయి. అవి తెరుచుకోవు. అక్కడున్న విహంగం ఎగిరిపోయింది సుధ వెళ్ళిపోయింది. ఆ యింటిని శూన్యం చేసి వెళ్ళిపోయింది. ఆ శూన్య గృహంలో ఏ దీపం వెలుగుతుంది? ఆ చీకటి వెలుగునికూడ స్వాధీనం చేసికుంటుంది. ఆ గృహం శిథిలమై పోతుంది.

"కృ – ష్ణా!"

కృష్ణ ఆలోచనలు మనస్సులోనే కేంద్రీకృతమైనాయి. ఏదో బలహీనత.

గదిలో దీపం ఆరిపోయింది, చమురు లేక. చీకటి ఆవరించుకుంది.

ఈ రాత్రి ఇంత భయంకరంగా వున్నదేమిటి? తన గుండెలో గుబులు, దిగులు –

చంద్రబింబము మేఘసంఛన్నమైంది! చీకటిలో ఎన్నో ఆకారాలు, ఎన్నో ప్రశ్నలు. ఈ చీకటికి కూడా మనస్సు వుందా?

"కృ – ష్ణా!"

విధివిరామంలేని పిలుపులు. సుపరిచితతమైన గొంతు కాని ఎవరిదో చెప్పలేని స్థితిలో వున్నాడు.

మనస్సు గతంలోకి పరుగెత్తింది:

చూపులు అక్కడే కిటికీవద్ద నిలిచి పోయినయి.

కిటికీతలుపులు తెరుచుకున్నయి. చీకట్లో ఎవరిదో రూపం! కృష్ణ ఆత్రంగా చూశాడు

"ఎవరు ?" అన్నాడు గద్గద స్వరంతో.

ఆమె జవాబు చెప్పలేదు. వెక్కి వెక్కి ఏడ్చింది.

"ఎందుకు ?" అన్నాడు ఏమిటో అర్థంకాక.

ఆమె దుఃఖం కట్టలు తెంచుకుంది.

"ఎందుకేడుస్తావు! నీ వెవరో చెప్పు? నీ నిజస్వరూపం నాకు చూపించు. నిన్ను స్త్రీగా నమ్మలేకపోతున్నాను" అన్నాడు ఏదో బాధతో.

ఆమె ఆశ్చర్యంగా చూసింది. ఇవతలికి వచ్చింది.

అదే! తెల్లని చీర! తెల్లని రవిక! విరబోసుకున్న జుట్టు. గాలిలో తేలిపోయే రూపం. ఏమి టిది? ఏమి టీ హేమాకృతి?

"ఎందుకు వచ్చావు?"

ఆమె అతని సమీపానికి వచ్చింది. నీకోసరమే నన్నట్లుగా చూసింది. ఆమె మూగజీవిలా వుంది.

"ఎందుకు?" అన్నాడు అర్థంకాక.

రమ్మని పిలిచింది. అతను వేణువును చేతితో పట్టుకుని బయలుదేరాడు. ఆమె గాలిలో తేలుతూ పోతోంది. అతను మంత్రబద్ధభుజంగంలా ఆమె వెంట బయలుదేరాడు. ఈ నిశీధి అతని ఆత్మకు శృంఖలాలు తగిలించింది. తన శంఖారావపు మత్తును పూసింది.

అతను సర్వాన్ని విస్మరించాడు. ఆదిమధ్యాంతాలలో వుండే ఏక రూపమే అతని కళ్ళకు కనపడింది. అతని మనస్సు ఆ రూపం దగ్గరే కాపురం ఏర్పరచుకుంది.

ఆమె వెళ్ళి శ్మశానం చేరింది. అతనామెకు అయిదారడుగుల దూరంలో ఆగాడు.


"ఏం చేయను? ఎందు కిక్కడికి తీసుకువచ్చావు? ఇది క్రొత్త రూపమా?"

ఆమె తలూపింది. మురళి ఊదమని సంజ్ఞ చేసింది.

ఏమి టీమె? ఈమె స్వరం మరణించిందా?

అతను అప్రయత్నంగా మురళి ఊదటం మొదలుపెట్టాడు. నిశీధిని విశ్వసంగీతంలా వేణుగానం శ్మశానమంతటా నిండింది. ఆ గానానికి పరవశురాలై శ్మశానసుందరి చలనరహితమై వింటూ కూర్చుంది. అతనికేమీ తెలియటం లేదు. ఆ రూపం తప్ప ఏమీ కనపడటం లేదు. ఈ భయంకరమైన అంధకారం అతన్నేమీ చేయలేకపోయింది. నక్కల కూతలు, కీచురాయి అరుపు, నల్లని చీకటిరాత్రి తన కఠినమైన రాతి పెదవులతో అతన్ని చుంబించటం ఏమీ తెలియటం లేదు.

ఆమె కాలం ఎగురవేసిన తెల్లని




"ఏమోయ్ సుబ్రావ్! నీ ప్రేమవ్యవహారం చెడిందని విన్నాను నిజమేనా?"

"నిజమేనోయ్ నే నిచ్చిన బహుమతులన్నీకూడ తిరిగి ఇచ్చేసింది."

"అరెరె! అయితే మరింత విచారించాలి."

"ఎందుకోయ్ విచారం! నాకు చాల సంతోషంగాఉంది, నే యిచ్చిన బహుమతులతోపాటు మరెవరో ఇచ్చినవికూడా నా కిచ్చేసింది."

---

గాలిపటంలా ఎగురుతూవుంది గాలిలో. ఆమె ఊర్వశిలా అందంగా వుంది.

ఆమె ముఖంలో చిరునవ్వులు. సర్వాంగాలు 'సుధా' మయమై చేతనత్వాన్ని తనలో నింపుకున్నాయి. ఈ అంధకారపు దేవాలయంలో కాళరాత్రి, ఎవరికీ పిలుపులు వినబడని చోట నారాయణాంశ సంభూతయైన అమృతత్వానికి అతని ప్రేమనివేదనలా మురళీరవము వినిపిస్తున్నది!

రాత్రికన్య ఈ గానం వింటూ నడవటం మరిచిపోయింది. ఒక్కసారి సూర్యకరాలు కావలించుకునేసరికి భయవిహ్వలయై పారిపోయింది.

వేణుగానం ఆగిపోయింది.

"ఇక నేను వస్తాను!" అంది ఆమె.

"రేపు వస్తావా?" అన్నాడు ఆశగా.

ఆమె మందహాసం చేస్తూ తలూపింది. సమాధుల మధ్యగా వెళ్ళి గాలిలో కరిగిపోయింది.

ఏనాడూ లభించని రసానుభూతి ఈనాడు లభించిం దతనికి చాలా సేపు ఆ వంకే చూసి బయలుదేరాడు ఒంటి నిండా భస్మరాసులతో శివుడై వస్తున్న సంగీతపు మాస్టర్ని చూసి ఊరు ఊరంతా విడ్డూరంగా చెప్పుకున్నారు

ఇది వేదన! ఇది ఆరాధన!

ఆ మొదటి దర్శనంతోనే ఆమె అతని మనస్సునీ, ఆత్మనీ బంధించింది అప్పు డతనికి అన్వేషించటం తెలిసింది సూర్యుడు పరమవిరోధు డైనాడు ఆ కమనీయరాత్రిని శాశ్వితంగా వుండనీయక తన తీక్షణ కరాలతో గ్రుచ్చి హింసించి ఎందుకు నాశనం చేస్తాడు? మళ్ళీ ఆ రాత్రి ఎప్పుడు వస్తుంది? ఆ మహాశ్మశానంలో ఎప్పుడు స్వేచ్ఛగా విహరించగలడు? ఎప్పుడు శాంతి పొందగలడు?

అదివరకు ఈ జీవితమంతా శూన్యం కోసరమే సృష్టింపబడిం దనుకున్నాడు కాని జీవితానికి పరికల్పం దుఃఖం కాదు, శూన్యం కాదు రెండాకుల పరిష్వంగంలో పరవశించిపోయే సుమమే జీవితం! అది రాలిపోయినా దాని పరిమళం శాశ్వితం

ఆలోచిస్తే ఈ పరిచయం విచిత్రం గానే వుంది ఆమెవరు? తను గుర్తు పట్టలేక పోతున్నాడు కాని ఎక్కడో చూసిన గుర్తు ఆమె సమగ్రరూపం తనకర్థంకావటంలేదు. ఆమె ఈ విశ్వం లోని భాగం కాదు దాని కతీతమైన మరో స్థితి మానవత్వపు పరిధులను దాటి అమృల తత్వాన్ని పొందిన స్థితి జగద్వ్యాప్తమైన సత్యం ఈరుడు గట్టి ప్రాణప్రతిష్ఠ చేసికున్న రూపం కాలానికి పూచిన పువ్వు! యుగయుగాల ఘోరతపస్సులోనుండి లేచి ఇప్పుడే వచ్చిన స్త్రీ ఆమె! కాలం ఆమె కోసరం జీవిస్తుంది తనెందుకు జీవించడు?

ఈ సౌందర్యానికి సమానత్వం ఎక్కడిది? నిజానికి ఆమెవలననే తన సౌందర్యం హృదయగతమైంది ఇందులోంచి సర్వప్రపంచం సౌందర్యమయంగానే కనిపించసాగింది అతి భయంకరమైన ఆ మహాశ్మశానంలో కూడ అతను సౌందర్యాన్ని చూశాడు ఆరాధనయొక్క పరిపూర్ణస్థితిని చేరుకున్నాడు తన జీవితం పరిమితమైంది దానికి ప్రకృతి ప్రాతింది అయింది తను సౌందర్యోపాసకు డైనాడు అతనిప్పుడు మరణసౌందర్యాన్ని కూడ క్రోలగల స్థితిలో వున్నాడు అతని మనశ్చిత్రం లయానుగతమైంది ఆమె అతని ప్రాణమైంది ప్రాణస్పందిని అయింది ప్రాణానికి ధ్వని అయింది. అతని మౌన మైంది ఆ మౌనానికి ప్రతిధ్వని అయింది

## 5

అతను మురళి వాయిస్తున్నాడు
ఆమె పరవశురాలై వింటున్నది!

"ఇదిగో, ని స్నేమని పిలువను ?" అన్నాడు పాట ఆపి.

చిగురుటాకులు కదిలినట్లు నవ్వింది.

"నీ యిష్టం వచ్చినట్లు పిలు, నాకు పేరు లేదు."

"అయితే ఎలా పిలవాలి ?"

"ఎందుకు పిలవటం ? పోనీ 'సుధ' అని పిలు."

అతని హృదయం ఉలిక్కిపడింది.

"సుధ !" అన్నాడు నిట్టూరుస్తూ.

"సుధ నీకు తెలుసా?" అంది ఆమె అతనివంకే చూస్తూ.

అతను బాధతో మెలిదిరిగి పోయాడు. అతని హృదయంలో ఒక స్త్రీ గాఢంగా నిట్టూర్చింది.

"నా కలతనిద్ర."

ఆమె బాధగా నవ్వింది. ఆమె చుట్టూ వున్న భస్మరాశులు పైకి లేచి అణగారిపోయినయి.

"సుధను నీవు ప్రేమిస్తున్నావా ?"

ప్రశ్న శూలంలా గ్రుచ్చుకుంది. వేదనతో, భావవిహ్వాలతతో అతని మనస్సు శకలం అయిపోయింది. దెబ్బ తిన్న పక్షిలా గిలగిల్లాడి పోయాడు. అతని హృదయంలో ఒక భావం ప్రకృతి వికృతవిజృంభణలా విరుచుకు పడింది.

"ఏమో! ప్రేమిస్తున్నాననే అనుకుంటాను."

"నీకు తెలియదా ?"

అతను నిరాశగా "తెలిసే వ్యవధి లేదు. దా స్నేమనాలో నాకు తెలియదు. ప్రేమ అనాలా? ఏమో? కాని సర్వకాల సర్వావస్థలయందు నాకు ఆమె కనిపించేది. సుఖంలోను, దుఃఖంలోను ఆమె అదృశ్య సాన్నిహిత్యమే నాకు తోడునీడయింది. నా ఆశ మిథ్యకాదు. నా భావం స్థిరపడక ముందే ఆ కేంద్రంలోనిఆమె దూరమైంది," అన్నాడు.

ఆమె మాట్లాడలేదు. ఏదో చెప్పాలని ప్రయత్నించింది. ఆమె చేతులు గాలిలో తేలినయి.

శ్మశానసుందరి తృళ్ళిపడింది.

"గతంలోని కన్నీటిని తలుచుకుంటే వచ్చేది కన్నీరేగాని పన్నీరు కాదు. బాధపడి ఏం ప్రయోజనం ?"

"అవును. అది నాకు తెలుసు. అందుకే ఈ వేణువుని తోడు తెచ్చుకున్నాను. ఇదే లేకపోతే —" అన్నాడతను బాధగా.

ఆమె మౌనంగా కూర్చుంది.

"నీ వెక్కడుంటావు ?"

"ఎక్కడేమిటి, అంతటా వున్నాను."

"ఇక్కడి కెందుకు వస్తున్నావు ?"

ఆమె నవ్వింది.

"నీకోసరం!"

"ఎప్పుడూ ఇక్కడే వుంటావా? నిన్నుకూడ పోగొట్టుకోటం నా కిష్టం లేదు," అన్నాడు వేదనతో.

"వెర్రివాడా! నేను జగద్వ్యాప్తమైన ఈశ్వరాంశ సంభూతమైన విచిత్ర పదార్థాన్ని. నాకు మరణం లేదు. జననం లేదు. యుగయుగాలనుండీ జన్మజన్మలనుండీ నీ కోసరం నేను, నా కోసరం నువ్వు — వస్తూనే వున్నాము!"

"నాకు పగలు కనిపించవేం?"

"నువ్వు చూడలేవు!"

"నీ వెక్కడ పుట్టావు?"

ఆమె గలగల నవ్వింది.

"నీ ఆత్మలో —"

"అయితే నే నిన్నాళ్ళూ నిన్ను గుర్తించలేదూ?"

"ఏమో!"

"నేను నిన్ను పోగొట్టుకోకుండా వుండాలంటే ఏం చేయాలి?" అన్నాడు ఆత్రంగా.

"నన్ను ప్రేమించాలి!"

"ప్రేమిస్తున్నాను!"

"ఇంకా! ఆ ఆరాధనలో మన ఐక్యాన్ని దర్శించగలగాలి!"

"నే కళ్ళుమూసినా తెరచినా నీవే కనపడుతున్నావు! నాజాగృతివి నీవు."

ఆమె మాట్లాడలేదు.

"నీవు పిశాచ రూపానివా?"

"కాదు!"

"దేవతవా?"

"కాదు."

"సర్వాంతర్యామివా?"

"కాదు!"

"నీ వెవరు? అమృతత్వానివా?"

"నీ స్త్రీని నీకోసరం పరితపిస్తున్న స్త్రీని. ప్రకృతినై నీ పురుషత్వాన్నాశించిన అభాగ్యురాలిని!"

"నన్ను నీవెలా గుర్తుపట్టగలిగావు?"

"జన్మజన్మలనుండి నీవు నాలోనే వున్నావు! నేను నీలోనే వున్నాను. మ నిద్దరికీ భేదంలేదు. ఈ అద్వైతాన్ని భంగంచేసే శక్తి ఎవరికీ లేదు. నీ రూపం నాలో చెరగని ముద్ర వేసుకుంది. నిన్ను గుర్తించటం ఏంకష్టం?"

"నన్ను మోసం చేస్తావా?" అన్నాడు జాలిగా,

"నేను మోసగత్తెగా కనిపిస్తున్నానా?"

"లేదు. నీవు శాశ్వతమైన స్త్రీవి. ప్రళయకాలంలో కూడ జీవించే వుంటావు. నా ఆత్మ చైతన్యానివి నీవు; సత్యానివి నీవు."

ఆమె నవ్వింది.

"మనం వివాహం చేసుకుందాం!"

"ఎప్పుడు?" అన్నాడు ఆశగా:

"సుధని మరిచిపోయినప్పుడు;" అంది ఆమె అతన్ని సూటిగా చూస్తూ.

"అది కష్టం! ఆమెమీద ఓ భావం వుంది, అదేమిటో నాకు తెలియదు

ఆమె ముఖంలో తృప్తి వెలిగింది.

"రేపురాత్రి! సరిగ్గా పన్నెండు గంటలకు మంచిముహూర్తం! అప్పుడు ఇక్కడికి ఒంటరిగా రా! మనిద్దరం ఏక మౌదాం."

"నీవు నన్ను ప్రేమిస్తున్నావా!"

"ఇంకా అనుమానమా? ప్రేమించకపోతే ఇక్కడకి ఎందుకు వస్తాను."

"నీవాళ్ళకి తెలుస్తే-"

"నా కున్నది నీ వొక్కడవే! ఇంకెవ్వరూ ఉద్ధరించలేరు."

"రేపురాత్రి మరచిపోవుగా?"

"ఊహుఁ!"

ఆమె వెళ్ళిపోయింది!

# 6

రాత్రి భయంకరంగా వుంది.

అమావాస్య నిశి. ఇది శశిలేని రాత్రి; తారకాహార పంక్తులు మాత్రం కుతూహలంగా తొంగి చూస్తున్నాయి. నల్లని కారుమబ్బులు ఆకాశాన్ని చుట్టుముట్టాలని ప్రయత్నిస్తున్నాయి.

రివ్వున గాలి వీస్తోంది!

దూరంగా శిథిలగృహపు ఒంటరి కిటికీతలుపు కొట్టుకుంటున్నది.

మర్రిచెట్టు రాక్షసత్వంలో ఊడల కోరలు భూమిలోకి దించి వికృతంగా నవ్వుతోంది

శివతాండవం జరుగుతున్నది శివుని కాలిగజ్జెలు ఘల్లుమంటున్నట్లు కీచురాళ్ళు అరుస్తున్నాయి. ఈ విరాట్స్వరూపుని పాదస్పర్శచేత పులకితురాలైంది శ్మశానం.

ఆకాశాన్ని మబ్బు లాక్రమించాయి. ఆకాశం హృదయాన్ని చీలుస్తున్నాయి మెరుపులు. ప్రకృతిలో దీపం ఆరిపోయింది.

అతను ఆత్రంగా వచ్చి పిలిచాడు

"సు - ధా!"

చీకటి వెర్రిగా నవ్వింది. అతనికి జవాబు రాలేదు. అతను పిచ్చిగా సమాధుల మధ్యనుండితిరుగుతున్నాడు

ఎదురుగా మర్రిచెట్టు గాలికి ఒళ్లు విరుచుకుంటోంది. అతని చుట్టూ చీకటి పిశాచనృత్యం ఆరంభించింది దానికి తగ్గట్టుగా ఆలోచిస్తున్నాయి నక్కలు, గుడ్లగూబలు!

"సు - ధా!" అతని ఆత్మని చీల్చుకుని వచ్చింది పిలుపు.

చీకటి ఆశలు కల్పిస్తోంది. ఆత్రంగా పోయి చూస్తే నిరాశ పకపకా నవ్వుతోంది.

అతనికి పిచ్చిపట్టిన ట్టయింది.

"సు-ధా! ఎక్కడ నీవు?"

సుధ పలుకలేదు.

అతను ఆశగా మురళి వాయించాడు. ప్రయోజనం శూన్య మైంది

సుధా! నీవు రావు! నన్ను

రానీవు. నీ రూపంతో, నీ ఆత్మతో నన్ను మత్తెక్కించి పిచ్చివాణ్ణి చేస్తున్నావు? ఏ గాలిలో, ఏ చీకటిలో దాక్కున్నావు?"

వర్షం ఆరంభమైంది. శ్మశానం శాంతిని కోల్పోయింది. వర్షపుజలాలు చీకటి నీడలలో దాక్కున్నాయి.

"సుధా! ఈ విశ్వాంతరాలలో ఎక్కడని నిన్ను వెదకను? ఏ కాలపు అణువులో దాక్కున్నావు? నేను నిన్ను కనుక్కోలేను. నీవే నా దగ్గరికి రావాలి! సు—ధా!"

ఈ నిర్జన నీరవనిశీథంలో జవాబు రాని ఎవరికోసం ఈ పిలుపు? అంత రాంగం అతన్ని ఏకాకిని చేసింది. ఆమె చరణాల మృదుశబ్దాన్ని ఆహ్వానిస్తున్నాడు. ప్రేమే జీవిత సర్వస్వమయింది. లాంఛనప్రాయం కాలేదు. శాంతి గమ్యానికి త్రోవ అయింది.

కర్మ అతని ఆత్మని గాలిపటం చేసి ఎగురవేస్తోంది. దురదృష్టం, ఆ దారపు బలం సన్నగిల్లుతోంది. అతని కర్మ భయంకరమైన వ్యాధిచేత కృశించిపోతోంది. కసికొద్దీ భవిష్యత్తును నమిలేస్తున్నది గతం!

"సుధా! ఎక్కడ నీవు? నీ అంగీకారం ఇప్పటికైనా పొందనీ—"

ఆ పిలుపు దిగంతాలను తాకి వచ్చింది.

అతను సర్వమూ మరచిపోయినాడు. నిర్వచనంలేని దీ స్థితి. జాగృతి కాదు; సుషుప్తికాదు; ఆ రెండింటి మధ్యావస్థ కాదు. ఒక ఏక స్వరూపాన్ని తనలోంచి బయటకు పంపుతున్న అనుభూతి. ఆ రూపం ఎలాంటిదో ఇంకా స్పష్టంగా అవగతం కాలేదు అతనికి. అది దిగ్వ్యాప్తమైన జాగృతి. విశ్వచైతన్యం. చీకటివెలుగు మంచి – చెడు, న్యాయము – అన్యాయము, అవమానము ఏమీ లేని మహా లయస్థితి. భౌతిక శక్తుల భావము ప్రభావము ఏమీలేని స్థితి. ఇది ఆరాధన పరిపక్వమైన స్థితి. జీవితంలోను మహా సౌందర్యంలోను వైవిధ్యం పొందిన తొలి ప్రత్యూషం ఈస్థితి ఇది ఆత్మ జాగృతి.

## 7

"సుధా! మొన్న రాలేదేం? ఆప్యాయంగా అడిగాడు.

"రాలేకపోయాను, నీవొచ్చావా? అంది నవ్వుతూ.

"వచ్చాను; నీ కోసరం అణువణువునా వెదికాను, ఎందుకు రాలేదు? అన్నాడు ఆత్రంగా.

ఆమె మాట్లాడలేదు.

"మీ వాళ్లు—" అన్నాడు అర్థోక్తిలో ఆగి.

"నాకు ఎవరున్నారు నీవు తప్ప? అంది ఆమె

అదికష్టం! ఆమెమీద ఓ భావం వుంది అదేమిటో నాకు తెలియదు

ఆమె ముఖంలో తృప్తి వెలిగింది

"రేపురాత్రి! సరిగ్గా పన్నెండు గంటలకు మంచిముహూర్తం! అప్పుడు ఇక్కడికి ఒంటరిగా రా! మనిద్దరం ఏక మౌదాం,"

"నీవు నన్ను ప్రేమిస్తున్నావా!"

"ఇంకా అనుమానమా? ప్రేమించకపోతే ఇక్కడకి ఎందుకు వస్తాను."

"నీవాళ్ళకి తెలుస్తే-"

"నా కున్నది నీ వొక్కడవే! ఇంకెవ్వరూ ఉద్ధరించలేరు."

"రేపురాత్రి మరచిపోవుగా?"

"ఊహుఁ!"

ఆమె వెళ్ళిపోయింది!

## 6

రాత్రి భయంకరంగా వుంది.

అమావాస్య నిశి. ఇది శశిలేని రాత్రి; తారకాహార పంక్తులు మాత్రం కుతూహలంగా తొంగి చూస్తూన్నాయి. నల్లని కారుమబ్బులు ఆకాశాన్ని చుట్టుముట్టాలని ప్రయత్నిస్తున్నాయి.

రివ్వున గాలి వీస్తోంది!

దూరంగా శిథిలగృహపు ఒంటరి కిటికీతలుపు కొట్టుకుంటున్నది.

మర్రిచెట్టు రాక్షసత్వంలో ఊడల కోరలు భూమిలోకి దించి వికృతంగా నవ్వుతోంది.

శివతాండవం జరుగుతున్నది శివుని కాలిగజ్జెలు ఘల్లుమంటున్నట్లు కీచురాళ్ళు అరుస్తున్నాయి. ఈ పిరాల్వ్యరూపుని పాదస్పర్శచేత. పులకితురాలైంది శ్మశానం.

ఆకాశాన్ని మబ్బు లాక్రమించాయి. ఆకాశం హృదయాన్ని చీలుస్తున్నాయి మెరుపులు. ప్రకృతిలో దీపం ఆరిపోయింది.

అతను ఆత్రంగా వచ్చి పిలిచాడు

"సు - ధా!"

చీకటి వెర్రిగా నవ్వింది. అతనికి జవాబు రాలేదు. అతను పిచ్చిగా సమాధుల మధ్యనుండితిరుగుతున్నాడు

ఎదురుగా మర్రిచెట్టు గాలికి ఒళ్లు విరుచుకుంటోంది. అతని చుట్టూ చీకటి పిశాచనృత్యం ఆరంభించింది దానికి తగ్గట్టుగా ఆలోచిస్తున్నాయి నక్కలు, గుడ్లగూబలు!

"సు - ధా!" అతని ఆత్మని చీల్చుకుని వచ్చింది పిలుపు.

చీకటి ఆశలు కల్పిస్తోంది. ఆత్రంగాపోయి చూస్తే నిరాశ పకపకా నవ్వుతోంది.

అతనికి పిచ్చిపట్టిన ట్టయింది.

"సు-ధా! ఎక్కడ నీవు?"

సుధ పలుకలేదు.

అతను ఆశగా మురళి వాయించాడు. ప్రయోజనం శూన్యమైంది

"సుధా! నీవు రావు! నన్ను

రానీవు. నీ రూపంతో, నీ ఆత్మతో నన్ను మత్తెక్కించి పిచ్చివాణ్ని చేస్తున్నావు? ఏ గాలిలో, ఏ చీకటిలో దాక్కున్నావు?"

వర్షం ఆరంభమైంది. శ్మశానం శాంతిని కోల్పోయింది. వర్షపుజలాలు చీకటి నీడలలో దాక్కున్నాయి.

"సుధా! ఈ విశ్వాంతరాలలో ఎక్కడని నిన్ను వెదకను? ఏ కాలపు అణువులో దాక్కున్నావు? నేను నిన్ను కనుక్కోలేను. నీవే నా దగ్గరికి రావాలి! సు—ధా!"

ఈ నిర్జన నీరవనిశిథంలో జవాబు రాని ఎవరికోసం ఈ పిలుపు? అంత రాంగం అతన్ని ఏకాకిని చేసింది. ఆమె చరణాల మృదుశబ్దాన్ని ఆహ్వానిస్తున్నాడు. ప్రేమే జీవిత సర్వస్వ మయింది. లాంఛనప్రాయం కాలేదు. శాంతి గమ్యానికి త్రోవ అయింది.

కర్మ అతని ఆత్మని గాలిపటం చేసి ఎగురవేస్తోంది. దురదృష్టం, ఆ దారపు బలం సన్నగిల్లుతోంది. అతని కర్మ భయంకరమైన వ్యాధిచేత కృశించి పోతోంది. కసికొద్దీ భవిష్యత్తును నమిలేస్తున్నది గతం!

"సుధా! ఎక్కడ నీవు? నీ అంగీకారం ఇప్పటికైనా పొందనీ—"

ఆ పిలుపు దిగంతాలను తాకి వచ్చింది.

అతను సర్వమూ మరచిపోయి నాడు. నిర్వచనంలేని దీ స్థితి. జాగృతి కాదు; సుషుప్తికాదు; ఆ రెండింటి మధ్యావస్థ కాదు. ఒక ఏక స్వరూపాన్ని తనలోంచి బయటకు పంపు తున్న అనుభూతి. ఆ రూపం ఎలాంటిదో ఇంకా స్పష్టంగా అవగతం కాలేదు అతనికి. అది దిగ్వ్యాప్తమైన జాగృతి. విశ్వచైతన్యం. చీకటివెలుగు మంచి — చెడు, న్యాయము — అన్యాయము, అవమానము ఏమీ లేని మహాలయస్థితి. భౌతిక శక్తుల భావము ప్రభావము ఏమీలేని స్థితి. ఇది ఆరాధన పరిపక్వమైన స్థితి. జీవితంలోను మహా సౌందర్యంలోను వైవిధ్యం పొందిన తొలి ప్రత్యూషం ఈస్థితి ఇది ఆత్మ జాగృతి.

# 7

"సుధా! మొన్న రాలేదేం? ఆప్యాయంగా అడిగాడు.

"రాలేకపోయాను, నీవొచ్చావా? అంది నవ్వుతూ.

"వచ్చాను; నీ కోసరం అణువణువునా వెదికాను, ఎందుకు రాలేదు? అన్నాడు ఆత్రంగా.

ఆమె మాట్లాడలేదు.

"మీ వాళ్లు—'' అన్నాడు అర్థోక్తిలో ఆగి.

"నాకు ఎవరున్నారు నీవు తప్ప? అంది ఆమె.

"మరి ?"

"ఇప్పుడు వచ్చానుగా !" అంది నవ్వుతూ.

"రోజూ వస్తావా ?"

"రోజూ వస్తాను; నీ కోసరం, నా కోసరం, మనిద్దరి కోసరం"

"సుధా! నా దగ్గిరికి రా! నాలో ఐక్యమైపో!"

సుధ నవ్వింది.

"నన్ను పట్టుకోలేవు."

"ఏం ?"

"ఇంకా నా స్థితి నీకు రాలేదు కనుక."

"అదేమిటి?" అన్నాడు ఆశ్చర్యంతో.

"అదంతే!"

"మనం పెళ్ళి చేసుకుందాం!"

"సరేనంటిని గదా!" అంది కిల కిల నవ్వుతూ.

"ఎప్పుడు ?" అన్నాడు ఆత్రంగా ఆమెమీదకి వొంగి.

"సరిగా పదిహేను రోజులకు; పూర్ణిమనాడు; రాత్రిపన్నెండు గంటలకు. ఇక్కడే ఈ ప్రదేశంలోనే - ఒంటరిగా రా! ఏం ?"

"పదిహేను రోజులా !" అన్నాడు నిరాశగా.

"అప్పుడుగాని మంచి ముహూర్తం లేదు," అంది నవ్వుతూ.

"రోజూ కలుసుకుందామా ?"



"నీపాట వినుకుండా వుండ గలనా?"

## 8

చల్లని వెన్నల కాస్తోంది! అమృత బిందువులతో జగమంతా నింపతున్నాడు చంద్రుడు. శ్మశానసుందరి తెల్లనిచీర ధరించింది. ప్రకృతి ధ్యాన మగ్న అయి స్తబ్ధంగా వుంది.

కృష్ణ మురళి వాయిస్తూ వచ్చాడు: నాదము ఎక్కడో శూన్యాంతరాల లోకి ప్రవహించింది. ఆకాశంలో పయనిస్తున్న ఒక మేఘ వధూరత్నం ఈ పాటకి తన గమనం మరచి పోయింది.

"సు – ధా!"?

అతని పెదవులు కదలటం లేదు. అతని ఉచ్ఛ్వాస నిశ్వాసలు సుధా మయమైనాయి. అతని ఆత్మ ఒంటరి తనపు శిథుని భరించలేక ఆమె ఆత్మ సహచర్యాన్ని కోరుతూంది.

"సు – ధా! ఓ సుందర దివ్య మూర్తి–"

ఈ పిలుపు ఎవరికి వినబడిందో? ఎవరి హృదయపు లోతులు వెదికిందో? ఆనంద పారవశ్యంలో ఏ గిరిశృంగాలు ఎక్కిందో!

మానవుడి అంతిమ ఘడియలు లెక్కబెడుతూ "టిక్ టిక్" మంటున్నది గడియారం.

సుధ రాలేదు:

ఉన్నట్లుండి ఈ భూమ్యాకాశాల నిండా మహామౌనం ఆవరించుకుంది.

శ్మశానం తపస్వినివలె వుంది. విశ్వానికి ఆత్మలా వెలుగుతున్నాడు చంద్రుడు.

"సుధా!"

సుధ పలుకలేదు.

ఏమి టిది? తన నింతదూరం చేయి పట్టి తీసుకువచ్చి వదిలివెళ్ళిపోతుందా? అతని హృదయం దడదడలాడింది.

కాలం స్తంభించింది! సృష్టి స్తంభించింది! ప్రకృతి స్తంభించింది.

ఆకాశాన హఠాత్తుగా కారు మబ్బులు ఆవరించినయి. ఈ రాత్రికి అంతం లేదు. ఇది దైన్యంతో కళా హీనమైపోయింది. విషణ్ణమనస్కురాలైన మబ్బులు ఆకాశంలో గుమి గూడినయి.

"సు–ధా!"

ఇది వేదన! దురదృష్ట వశాత్తు ఈ వేదనికి భాషలేదు, స్వరం లేదు. ఇది భాష కందని మానసిక పరిణామం!

గడియారం రెండు చేతులతో కాలాన్ని తిప్పుతోంది.

పన్నెండు గంటలు కొట్టింది!

ఆకాశం, చూడలేక కారుమబ్బుల చేతులతో ముఖం దాచుకుని బావురు మని ఏడ్చింది. కన్నీళ్ళతో జగమంతా నింపింది

వెన్నెలని చీకటి బానిస చేసుకుంది.

సుధా ! సుధా !

చేరువైన గమ్యం ప్రేమయొక్క పరిపూర్ణ స్వీకారం ఆత్మసమర్పణకి సుముహూర్తం.

కర్మ చేతిలోని దారం బలం పూర్తిగా సన్నగిల్లింది.

అతను సమాధిరాయి తగిలి క్రింద పడ్డాడు. సరిగా అదే స్థలంలో ఒక నాడు సుధ పంచభూతాలలో కలిసి పోయింది.

ఆతనికి స్పృహలేదు.

కర్మ విపరీతమైన బలహీనతతో చేతిలో దారాన్ని వదిలి కూలబడింది. అతని కాలిమీదనుంచి కాలసర్పం బుస్సున కాటువేసింది. అతని హృదయంలో శూన్యం కాపురం ఏర్పరుచుకుంది.

చైతన్యం క్రమంగా విలుప్తమౌతోంది.

అతని కళ్ళముందు ప్రకృతి వికృత విజృంభణలా సముద్ర కెరటం విరుచుకుపడింది.

అతని అంతరాత్మ అస్తిత్వాన్ననుభవించింది.

ఎప్పటినుండి ఈ తపస్సు ?

ఏమి టీ మౌనం ? ఉన్నట్లుంటి ఈ మౌనంలోంచి దివ్యసంగీతం.

ఈ విరాట్స్వరూపుని పాదస్పర్శ చేత శివత్వాన్ని పొందింది శ్మశానం. ఈ మరణం అందమైనది.

ఏదో మత్తు. తిరిగి మెలుకువరాని నిద్ర.

దూరంగా ఎవరిదో అడుగుల సవ్వడి అతని కళ్ళకి ఈ స్థూల ప్రకృతి సూక్ష్మమై పోతున్నది. ఇది రూపం లేని భావం.

చెరువులోని జలాలు కల్లోల పడి, చివరికి నిర్మలంగా ప్రవహించినయి. కెరటాలు ఎవరినో ఆశించి ఒడ్డుకు వచ్చి నిరాశగా వెనక్కి మళ్ళుతున్నాయి.

గూళ్ళలోని పక్షులు చెట్లకొమ్మల మీదకి వచ్చి చూస్తున్నయి. ఏం జరుగుతుందో తెలియకపోయినా ఏదో జరుగుతున్న దని తెలిసింది. ఏదో వెళ్ళిపోతోంది తనలోంచి. తను విశ్వంలోంచి వేరయిపోతున్నాడు

"ఏమైపోతున్నాను ?"

శూన్యమే జవాబు చెప్పింది.

అతనిముందు నూత్న జ్వాలా తోరణం కనపడింది. ప్రపంచం నూతనానుభూతి - నూతన సృష్టిపుటలు విప్పుకున్నది.

అడుగుల సవ్వడి దగ్గరైంది. అతని ఆత్మముందు తేజోరూపం కనపడింది.

"ఎవరు నీవు ?"

"నేను సుధని. పెళ్ళి చేసుకుందామన్నావుగా ! రా !" అంది నవ్వుతూ, అతనిలో లీనమైపోయి.

అతను తనని తను చూసుకున్నాడు. తనుకూడ అలాగే తేజోరూపమైనట్లు తెలిసికున్నాడు.

అతనిఆత్మ యుగయుగాల విద్యుత్ వహించి ప్రకాశవంతమై సుధ ఆత్మలో కలిసిపోయింది.